పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

వాహన 'వైరాగ్యం'

జబర్దస్త్ వేణు దర్శకత్వం వహించి నటించిన 'బలగం' సినిమా ఆద్యంతం 'కాకి' చుట్టూ నడిచింది.. అలాగే మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యుడి జీవితం 'పెట్రో' భారాల చుట్టూ గిర్రున తిరుగుతోంది. వాహనం నడవాలంటే పెట్రోల్ కావాల్సిందే. ట్యాంక్ నిండాలంటే జేబులో వెయ్యి రూపాయల నోట్ తీయాల్సిందే. దీంతో రూ.50కో, 100కో పెట్రోల్ పట్టించి చూసిచూసి, కుదిపి కుదిపి వాహనాన్ని నడిపే పరిస్థితి. జేబులో డబ్బులు లేనపుడల్లా 'నడకే' ఆరోగ్యమని సర్దుకుపోయే పరిస్థితి. నిత్యావసరాల్లోనూ పొదుపు చర్యలు పాటిస్తూ సామాన్యుడిలో 'పిసినారితనం' బయటకొస్తోందనడంలో ఆశ్చర్యం లేదు. అంతేకాదు ఒక్కోసారి వాహనమంటే 'వైరాగ్యం' పుట్టుకొస్తుంది మరి.

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తాను అధికారంలోకి వస్తే విదేశాల్లో దాచిన సొమ్మును తిరిగి తెప్పిస్తానని, ప్రతి భారతీయుని అకౌంట్లో 15 లక్షలు వేస్తానని నమ్మబలికిన మోడీ నమ్మకద్రోహం చేశాడు. అకౌంట్లో డబ్బు వేయకపోతే వేయకపోయాడు మన జేబుల్లోంచి డబ్బును లాగేసుకుంటున్నాడు.. మోడీ పాలనలో 78సార్లు పెట్రోల్, 76సార్లు డీజిల్ ధరలను అమాంతం పెంచేశారు. గ్యాస్‌ను 200 శాతం అటకెక్కించేశారు. పెట్రోల్ ధర రూపాయి పెరిగిందంటే..ఆ ప్రభావం సామాన్యుని కుటుంబంలో వెయ్యి రూపాయలుగా ఉంటుంది.. ఈ వెయ్యి రూపాయల లోటుని పూడ్చుకోడానికి ఇంట్లో కుటుంబ పెద్ద చేసే కసరత్తు పెద్ద యుద్ధమే.

2014, మేలో నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చే సమయానికి ఏపీలో లీటర్ పెట్రోల్ ధర 71.44గా ఉంది. లీటర్ డీజిల్ రూ.56.71 మాత్రమే. అపుడు క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్ రూ.105.71గా ఉంది. అధికారంలోకి వచ్చిన తరువాత ఆయిల్ కంపెనీల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ధరలు పెంచుకోవచ్చని జీవోను సైతం ఇచ్చారు. ఇంకేముంది కార్పొరేట్ శక్తులు అర్థరాత్రుల్లో చుక్కలు చూపిస్తున్నారు. ఇపుడు దేశంలో క్రూడాయిల్ బ్యారెల్ ధర రూ.86.21గా ఉంది. కానీ ధరలు మాత్రం పెట్రోల్ లీటర్ రూ.111.96, డీజిల్ లీటర్ రూ.102.64గా ఉంది. క్రూడాయిల్ బ్యారెల్ ధర దాదాపు 20 రూపాయలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం చుక్కల్లోనే ఉండటం గమనార్హం. వంటగ్యాస్ ధర మోడీ అధికారంలోకి వచ్చిన 2014లో 14.5 కిలోల సిలిండర్ ధర 400 రూపాయలు ఉండేది. ప్రస్తుతం డెలివరీ బాయ్ ఛార్జీలతో సహా రూ.1200 ఉంది. పెట్రోల్, డీజిల్‌ను జీఎస్‌టీ పరిధిలోకి తీసుకురావాలని వామపక్షాలు, ప్రజాస్వామ్యవాదులు కోరుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదు. జీఎస్‌టీ పరిధిలోకి తెస్తే వ్యాట్, ఎక్సైజ్ డ్యూటీ, ఇతరత్రా పన్నులు వేయాల్సిన పని ఉండదు. దేశవ్యాప్తంగా ఒకే ధర ఉంటుంది.

జీతం బండికే సరిపోతోంది

టి.హేమంత్‌కుమార్, తెల్లగుండ్లపల్లి,చిత్తూరు జిల్లా

నేను డిఎస్‌సి పూర్తి చేశాను. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నాను. కుటుంబాన్ని పోషించుకునేందుకు మా గ్రామానికి సమీపాన ఉన్న నగరంలో ఓ ప్రయివేట్ స్కూల్లో టీచర్‌గా పని చేస్తున్నాను. నెలకు 13వేల జీతం ఇస్తున్నారు. మా గ్రామం నుంచి స్కూల్‌కు వెళ్లాలంటే 32 కిలోమీటర్లు. బస్సు సౌకర్యం ఉన్నా అరకొరే. విధిలేక సెకండ్‌హ్యాండ్‌లో స్కూటర్ తీసుకున్నాను. దానికి పెట్రోల్ ఖర్చే నెలకు 5వేలకుపైగా అవుతోంది. ఏడెనిమిది వేలతో కాపురాన్ని ఎలా సాకేది.

సంపాదనలో సగం పెట్రోల్‌కే : కలకట సంతోష్, రత్నగిరి, ఐరాల

నేను ఓ ఫోటోగ్రాఫర్. ఏదైనా కార్యాలయాలకు పార్టీ మాట్లాడుకుని ఫోటోలు, వీడియోలు తీస్తుంటాను. మారుమూల పల్లెలకు సైతం ఆర్డర్లు వస్తుంటాయి. వేలకు వేలు ఖర్చుపెట్టి కెమెరాలు అద్దెకు తీసుకుంటాం. పైగా కార్యాక్రమాలకు సమయానికి హాజరయ్యేందేకు స్కూటరే దిక్కు. కార్యక్రమాలకు వెళ్లేందుకు, ఆర్డర్లు తీసుకునేందుకు, ఫోటోలు చెక్‌చేసేందుకు, వీడియో విజువల్స్‌కు, ల్యాబ్‌కు ఇలా ఒక కార్యక్రమానికి 10సార్లుపైగా తిరగాల్సిన పరిస్థితి. సంపాదనలో సగం పెట్రోల్‌కే ఖర్చవుతోంది.

ఎక్కువ సార్లు నడిచే వెళ్లుతున్నా : విక్రమ్‌కుమార్, శెట్టిపల్లి, తిరుపతి

నేను తిరుపతి సమీపంలో నివసిస్తూ, రోజూ పనికి తిరుపతి నగరానికి వస్తుంటాను. చిన్నషాపులో పని చేస్తాను, వారు ఇచ్చే జీతం ఎక్కువగా బండికి పెట్రోల్ పట్టాల్సిన పరిస్థితి. పైనాన్స్‌లో స్కూటర్ తీసుకున్నాను. ఇటు నెల నెల డ్యూ, మరో పక్క పెట్రోల్‌కు పెట్టలేక, ఒక్కోసారి బండి ఇంట్లోనే పెట్టి పనికి నడిచి వెళు ్లతున్నాను. పెరిగిన ధరలను తగ్గించాలి.

పెట్రోల్ భారం భరించలేకున్నాం : ఆత్రేయ, చిరుద్యోగి, తిరుపతి

పెట్రోల్ ధరల భారాన్ని భరించలేకపోతున్నాం. రోజూ 10, 20 పైసలు పెంచుకుంటూనే పోతున్నారు. అరాకొర జీతాలతో బతుకుతున్న మేం ఎలా జీవించగలం. ఒక పక్క పెరిగిన నిత్యవసర ధరల వల్ల కుటుంబ అవసరాలకు సంపాదన చాలడంలేదు. పొదుపు సంఘాలు, బండి డ్యూలు కట్టాలి. పైగా ఆకాశాన్ని అంటేలా పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు. ప్రభుత్వాలు స్పందించి పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు తగ్గించాలి.

మా ఊరికి బస్సు లేదు : పెనుమూరు మునికృష్ణ, లింగనపల్లి, పాకాల

నేను మా ఊరికి సమీపంలోని హోటల్‌లో పని చేస్తుంటాను. మా ఊరు నుంచి పని చేసే చోటికి 14 కిలోమీటర్లు. రోజు ఉదయం, సాయంత్రం బండిపైనే పనికి వెళ్లాలి. గతంలో ఉన్న బస్సు సర్వీసును ఎత్తేశారు. పనికెళ్లాలంటే బండే ఆధారం. పెరిగిన పెట్రోల్ ఛార్జీల వల్ల జీతం డబ్బులు చాలక ఇబ్బంది పడుతున్నాను.

మోడీని గద్దె దించండి..

దేశాన్ని కాపాడండి..!

పోస్టర్ ఆవిష్కరణలో సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి- పుంగనూరు: బిజెపి మతోన్మాద కార్పొరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధానాలను నిరసిస్తూ ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా బుధవారం పుంగనూరు కేంద్రంలో 'ప్రచారభేరి' గోడపత్రికలను సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జనార్ధన్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి నిత్యావసర వస్తువులు ధరలు అదుపు చేయడంలో మోడీ సర్కార్ ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. గత 9 సంవత్సరాల నుంచి ఒక పథకం ప్రకారం మతవిద్వేషాలు రెచ్చగొట్టడంతో మన భారత రాజ్యాంగాన్ని లౌకికతత్వాన్ని విధ్వంసం చేయడం, కార్పొరేటర్ల దేశంగా మార్చడం చేస్తున్నదని అన్నారు. మోడీ చేస్తున్న దుర్మార్గాలను ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడం నిర్బంధిస్తుందన్నారు. మన రాష్ట్రానికి ప్రత్యేకహోదా, జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకపోగా ఉత్తరాంధ్ర జిల్లాలకు తలమానికంగా ఉన్న విశాఖస్టీల్ ప్లాంట్‌ను అమ్మేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రధానమైన రాజకీయ పార్టీలు మోడీని ఒక్క మాట అనడానికి భయపడుతున్నారని అన్నారు. మోడీ నియంతత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు దేశవ్యాప్త ప్రచారంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని కూడా ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పుంగనూరులో ఉపాధి కల్పించే పరిశ్రమలపై దష్టిపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాసమస్యలపై ప్రశ్నించే గొంతులను అణిచే ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు. పుంగనూరులో చింతపండు కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పుంగనూరు సిపిఎం కార్యదర్శి, సిపిఐ కార్యదర్శి రామ్మూర్తి నాయకులు మౌలా, మస్తాన్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లోని శాఖలను పరిశీలించిన కలెక్టర్



కలెక్టరేట్లోని వివిధ శాఖలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా సచివాలయంలోని వివేకానంద భవనం, జ్యోతిరావు పూలే భవన్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌లో గల వివిధ శాఖల కార్యాలయాలను బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పరిశీలించారు. కలెక్టరేట్ ఆవరణం గల రికార్డు గది, నిర్మాణంలో గల స్పందన భవనం, మొత్తం ఆవరణంను కలయ తిరిగి అక్కడున్న వసతులపై ఆరా తీశారు. మూడు భవనాలలో గల సదుపాయాలు, ఇతరత్రా అంశాల గురించి డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్ కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, ఆర్అండ్‌బి ఎస్‌ఈ దేవానందం, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, సంబంధింత అధికారులు ఉన్నారు.

లక్ష్యాల సాధనకు కృషి చేయండి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యాల సాధనకు కషిచేయాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలసి వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా అంశాల మేరకు వివిధశాఖలకు కేటాయించిన లక్ష్యసాధనకు కషి చేయాలని తెలిపారు. ఈనెల 20న రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ఉన్న నేపథ్యంలో సంబంధిత శాఖల విభాగాధిపతులు అందుకు సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా సంబంధితశాఖల సమన్వయంతో జిల్లాకు లక్ష్యాలను అధిగమించేందుకు సమిష్టిగా పనిచేద్దామని అన్నారు. సమావేశంలో జెడ్పిసిఈఓ ప్రభాకర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్‌ఈ చంద్ర శేఖర్‌రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్‌ఈ దేవానందం, చిత్తూరు ఆర్డీఓ రేణుక, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన పశు సంవర్ధక శాఖల అధికారులు మురళీకష్ణ, మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్, డ్వామా, ఐసిడిఎస్ పిడిలు, గంగాభవాని, నాగశైలజ, డిపిఓ లక్ష్మి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గర్భిణులు, చిన్నారుల ఆరోగ్యానికి ప్రాధాన్యత

సాంఘిక సంక్షేమ సంఘం ఛైర్మన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమంతో పాటు గర్భిణుల ఆరోగ్యానికి ఎంతగానో ప్రాధాన్యత ఇస్తోందని, వారి సంక్షేమానికి కషిచేయాలని జిల్లా పరిషత్ మహిళా శిశు సంక్షేమశాఖ స్థాయి సంఘం ఛైర్మన్ భారతి అన్నారు. జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో 5వ స్థాయి సంఘ సమావేశం ఛైర్మన్ భారతి, జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, సంక్షేమ సంఘ కమిటీ ఛైర్మన్ రమ్యల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు జిల్లాలో మహిళాశిశు, గర్భిణీ స్త్రీల సంక్షేమానికి చేస్తున్న కషిని వివరించారు. ఈ సందర్భంగా సంఘఛైర్మన్ మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకురావడం జరిగిందని, వీటి ద్వారా వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు గుర్తించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తల్లిదండ్రులు లేని వారికి మిషన్ వాత్సల్య పథకం తీసుకురావడం జరిగిందని అర్హులందరూ ఈపథకంలో చేరేందుకు కషి చేయాలని అన్నారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ, వెనుకబడిన, గిరిజన మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేసేలా చూడాలని జడ్పీ చైర్మన్ 2, సంక్షేమ స్థాయి సంఘ కమిటీ చైర్మన్ రమ్య అన్నారు. సాంఘిక స్థాయి సంఘ సమావేశం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్ కులాలు వెనుకబడిన తరగతులు గిరిజన మైనారిటీల సంక్షేమం కోసం చేస్తున్న అభివద్ధి గురించి అధికారులు నివేదికను సమర్పించారు. వివిధ వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను లబ్ధిదారులకు చేర్చాల్సిన బాధ్యత అధికారులపై ప్రజాప్రతినిధులపై ఉందని నిజమైన లబ్ధిదారులు ఈ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత కూడా మనపై ఉందని అన్నారు. ఇతరస్థాయిలో అమలు గురించి నివేదికలు ఇవ్వాలని ఈసందర్భంగా ఆమె అన్నారు. జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

జెడ్‌పి స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి

చిరుధాన్యాల వంటలు అద్భుతం : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలు అద్భుతంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ సగిలిషన్మోహన్ కితాబిచ్చారు. బుధవారం ఉదయం డిఆర్‌డిఏ ట్రైనింగ్ సెంటర్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మిల్లెట్స్ ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయగా ఈఫెస్టివల్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ దంపతులతో పాటు ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, డిఆర్‌డిఏ పీడీ తులసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల సమాఖ్యల ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలసభ్యులు చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాల ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. ఈప్రదర్శనలో పలమనేరు, గుడిపాల, బంగారుపాళ్యం, గంగాధరనెల్లూరు, చిత్తూరు రూరల్, పూతలపట్టు, ఐరాల, పులిచర్ల మండల సమాఖ్య, స్వయం సహాయక సంఘాలు సభ్యులు రాగులు, సజ్జలు జొన్నలు, కొర్రలు, అండు కొర్రలు, సాములు, ఊదలు, అరికెలతో తయారు చేసిన వంటకాలను ప్రదర్శన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాలు అద్భుతంగా ఉన్నాయని, వంటకాలను రుచి చూసి బాగా రుచిగా తయారు చేశారని మహిళలను అభినందించారు. ఆరోగ్య సంరక్షణకు చిరుధ్యానాల వాడకం ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ప్రతి చిరుధాన్యాల వంటకాలు తయారీ విధానం వాటి పోషక విలువలు గురించి కలెక్టర్‌కు సంఘ సభ్యులు వివరించారు.

చిరుధాన్యాల వంటకాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

అనంతరం డిఆర్‌డిఏ ముద్రించిన మన చిరుధాన్యాలు మన వంటకాలు అనేపుస్తకాన్నికలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీ కష్ణ, సోషల్ వెల్ఫేర్ డిడి రాజలక్ష్మి, డిఆర్‌డిఏ ఏపిడి రవి, డిపిఎం వెంకటేష్, రవికుమార్, మధుసూదన్, జేడీఎం సరితారెడ్డి, ఏపీఎం సూరి పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం

ఉపాధి హామీ పనులు కల్పించాలి : జడ్పీ చైర్మన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ప్రధానంగా వేసవిలో నీటికొరత రాకుండా అత్యుత్తమ వైద్యసేవలు గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ పనులు మరింతగా పెంచాలని జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు తెలిపారు. బుధవారం జెడ్‌పి సమావేశపు మందిరంలో జిల్లాస్థాయి సంఘ సమావేశం చైర్మన్, జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. 1, 7, 2, 4 స్థాయి సంఘాలకు ఛైర్మన్‌గా జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జెడ్‌పి ఛైర్మన్ మాట్లాడుతూ వేసవితీవ్రత వల్ల ప్రజాప్రతినిధులు అధికారులు చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కషిచేయాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరాకి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించి అమలు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. అనంతరం రెండవస్థాయి సంఘం అయిన గ్రామీణ అభివద్ధి, ఉపాధి హామీ పనులు, పరిశ్రమలు వ్యవసాయ మార్కెటింగ్ ప్రగతి గురించి చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు ఇచ్చిన నివేదికను పరిశీలించిన పిదప సభ్యులు ఉపాధిహామీ పనులు కొనసాగేలా చూడాలని గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి పనులు వరంగా మారాయన్నారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పనులు చేపట్టడంతో పాటు జిల్లాలో ఏర్పాటు కానున్న పరిశ్రమలలో జిల్లా ప్రజలకే ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలని, రానున్న కాలంలో వ్యవసాయానికి సంబంధించి ఉత్పత్తులపై మంచి మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో మార్కెట్లు ఏర్పాటు కావడం జరిగిందని రైతులకు గిట్టుబాటు అయ్యేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. నాలుగవ స్థాయి సంఘం విద్యా మరియు వైద్య సేవల గురించి మాట్లాడుతూ విద్యా దీవెన, విద్యా వసతి దీవెనలతో పాటు ప్రైవేటు పాఠశాలలో అడ్మిషన్లు వైద్యశాఖలో అమలవుతున్న ఫ్యామిలీ డాక్టర్ విధానం గురించి అధికారులు సభ్యులకు వివరించారు.

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టండి : కలెక్టర్

మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ సగిలి షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వేసవిని దృష్టిలో ఉంచుకొని మునిసిపాలీటిలలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయిలతో కలిసి చిత్తూరు, పుంగనూరు, పలమనేరు, నగిరి కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేకదష్టి పెట్టి తడిచెత్త, పొడిచెత్త ప్రతిరోజు కచ్చితత్వంగా ఇంటింటి నుండి సేకరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న టిడ్కోఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని, ఈ సముదాయం వద్ద మౌలిక సదుపాయాల కల్పనపై చర్యలు చేపట్టాలని కమిషనర్‌కి సూచించారు. సమావేశంలో కమిషనర్లు అరుణ, నరసింహ ప్రసాద్, వెంకట రమణారెడ్డి, కిరణ్ కుమార్, సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

దళితవాడలో మంత్రిని నిలదీసిన గ్రామస్తులు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని కురివికుప్పం, గుంతలచేనం, చింతలగుంట, చింతలగుంట హరిజనవాడ, అడపాలబైలు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బుధవారం ఈ కార్యక్రమం ఆయా గ్రామాల్లోని స్థానిక సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి హాజరయ్యారు. ఈసందర్భంగా కురివికుప్పం హరిజనవాడలో గ్రామస్తులు ఆగ్రామానికి శ్మశానవాటికకు దారి లేదని, మంచినీటి సౌకర్యం, రోడ్డు మౌలిక వసతులు లేవని ఆయనను నిలదీశారు. దీంతో స్థానిక నాయకులు కురివికుప్పం గ్రామస్తుల మధ్య కొంత ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో ఆగ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిలుపుదల చేశారు. మిగిలిన గ్రామాల్లో ఈకార్యక్రమం సజావుగా సాగింది. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు సుకుమార్, ఎంపీపీ బండి నాగరాణి, వైసిపి మండల అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, నల్లవెంనపల్లి సర్పంచ్ శోభ పుష్పరాజ్, బండి గోవర్ధన్‌రెడ్డి, పేట ధనుంజయరెడ్డి, బొజ్జారెడ్డి, రామయ్య, చిన్నమ్మ రెడ్డి పాల్గొన్నారు.

పుంగునూరు పోలీసులపై చర్యలు తీసుకోవాలి

దళిత సంఘాల జేఏసీ డిమాండ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పుంగునూరు పట్టణంలో అంబేద్కర్ ఫ్లెక్సీల విషయంలో అనవసరంగా జోక్యం చేసుకొని దళిత నాయకులను కొట్టి, అవమానపరిచి, స్టేషన్‌కు తరలించిన పోలీస్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం చిత్తూరు నగరంలో దళిత ప్రజాసంఘాల కార్యాలయంలో కొమిట్లా ధనంజయరావు అధ్యక్షతన వివిధ ప్రజాసంఘాల నాయకులు పుంగనూరులో దళిత నాయకులపై జరిగిన దాడిని నిరసిస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘల జేఏసీ చైర్మన్ ధనంజయ్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ ఫ్లెక్సీలు కట్టిన విషయాన్ని పోలీసులు అడుగుతున్న సందర్భంలో సానుకూలంగా సమాధానం చెబుతున్న దళిత నాయకులను చొక్కా పట్టుకొని ఈడ్చుకుంటూ కొడుతూ స్టేషన్కు తరలించడం దారుణమన్నారు. జేఏసీ గౌరవ చైర్మన్ మునస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులంటే రాజకీయ నాయకులతోపాటు పోలీసులకు చులకనగా కనబడుతున్నారని రాజకీయ అండదండలతో పోలీసులు దళితులపైన అక్రమ కేసులు, అరెస్టులు చేయడం ముమ్మాటికీ రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని అన్నారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నూర్ ఈశ్వర్, జేఏసీ మహిళా నాయకురాలు విజయగౌరీ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పైన విపరీతమైన దాడులు చేస్తున్నారని, వాటిని అరికట్టలేని పోలీసులు, ప్రశ్నించిన దళితులపైన విక్షణారహితంగా దాడి చేస్తున్నారని,పుంగనూరు పోలీసులు పైన చర్యలు తీసుకోవాలన్నారు. జేఏసీ కార్యదర్శి కాంజీవరం సురేంద్ర మాట్లాడుతూ పుంగునూరు పట్టణంలో ఫ్లెక్సీలు కట్టిన పాపానికి దళిత నాయకులను కొట్టడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఏఐడిఆర్‌ఎఫ్ జిల్లానాయకులు దాము మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలపై పోలీసులు పెత్తనం మానుకోవాలని హితవు పలికారు. చిత్తూరు మండలం మాలమహానాడు నాయకులు ప్రభాకర్, మనోహర్, కెకె.రవి, చెంగల్ రాయులు, తదితరులు పాల్గొన్నారు.



పండ్ల తోటల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి- పాలసముద్రం: జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనులతో పెంపకంపై ఉపాధి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఏపీడీ సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏపీవో బాల, జేఈ అనుష సమీక్షంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీడీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలంలో జాబ్‌కార్డు ఉండి ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. పండ్ల తోట పెంపకంలో మామిడి, కొబ్బరి, దానిమ్మ, నిమ్మ, సపోటా, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్లతోట పెట్టుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన రైతుల వద్ద దరఖాస్తులు తీసుకొని ఎస్టిమేట్ వేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాల్సిన బాధ్యత సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందని హెచ్చరించారు. ఉపాధి పథకంలో మెట్లకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి కూలీల ఫోటోలను ఆన్లైన్లో పెట్టాలని సూచించారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

ప్రజాశక్తి - పాలసముద్రం: మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఎంపీడీవో శ్రీనివాసన్ తెలిపారు. బుధవారం నరసింహపురం అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అంగన్వాడీ కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధన మేరకు మెనూప్రకారం మధ్యాహ్నం భోజనం పెట్టాలని సూచించారు. భోజనం చేయకముందు ప్రతి చిన్నారికి ఉడికిన కోడిగుడ్డు విధిగా ఇవ్వాలని హెచ్చరించారు. తప్పకుండా ఇంగ్లీష్ పదాలు నేర్పించాలని, గర్భిణులు, బాలింతలకు మధ్యాహ్నం భోజనం కేంద్రంలోని పెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి రమేష్, పంచాయతీ కార్యదర్శి శంకర్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు బట్టలు పంపిణీ

ప్రజాశక్తి- రామకుప్పం: రంజాన్ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు, మాజీ సర్పంచ్ ఎస్.ఉబేదుల్లా కుటుంబ సభ్యులు బుధవారం మండల పరిధిలోని పేద ప్రజలకు పెద్దఎత్తున బట్టలను పంపిణీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిఏటా రంజాన్ పండుగ సందర్భంగా గ్రామంలోని పేదలకు, పేద ముస్లిం కుటుంబంలోని మహిళలకు బట్టలు పంపిణీ చేశారు. వేలాదిమంది నిరుపేదలకు బట్టలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుంది. కార్యక్రమంలో ఉబేదుల్లా కుమారులు ముజాహిద్, న్యాయవాది తన్విద్ బాష, సహోదరులు అబ్దుల్ సాబ్, సిక్బత్, కుటుంబసభ్యులు సిరాజ్, ఇమ్రాన్, తఫ్రాజ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి- రొంపిచెర్ల: మండల పరిధిలోని రొంపిచెర్ల గ్రామపంచాయతీలో నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షులు మునిరాజు శర్మ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. రొంపిచెర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ ఇబ్రహీం ఖాన్ రిబ్బన్ కట్‌చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని కొనియాడారు. ఎంపీడీవో రాజేంద్ర, ఈవో నాగరాజ, వైసిపి నాయకులు కరీముల్లా, లక్ష్మయ్య, నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రధాన కార్యదర్శి దేవలపల్లి అశోక్ కుమార్‌రెడ్డి, కిషోర్ కుమార్, గీత పాల్గొన్నారు.

సరస్వతీపురంలో...

ప్రజాశక్తి- సోమల: మండలంలోని నంజంపేట పంచాయతీ సరస్వతీపురం గ్రామంలోని బస్సు షెల్టర్‌లో పంచాయతీ వారు గ్రామస్తులు కలసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బాటసారులు, వాహనదారులు ఎండ తీవ్రత దష్ట్యా దాహం తీర్చుకునేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు ఉపసర్పంచ్ ముబారక్ తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్ సలాం, చంద్రశేఖర్, రెడ్డప్ప, గంగాధర్, భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

కమనీయంగా ద్రౌపది దేవి కల్యాణం

ప్రజాశక్తి- యాదమరి: ద్రౌపది దేవి సమేత పాండవుల కళ్యాణం కమనీయంగా జరిగింది. ఈమేరకు మండలంలోని దాసరాపల్లి గ్రామంలో ఉన్న ద్రౌపదిదేవి సమేత ధర్మరాజులస్వామి ఆలయంలో మహాభారత యజ్ఞం, ద్రౌపదిదేవి సమేత పాండవుల కళ్యాణం నేత్రానందంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. పూతలపట్టు మండలం పాలకూరు గ్రామానికి చెందిన నవనీత మునస్వామి దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. కళ్యాణం అనంతరం ఆలయంలో అన్నదానం చేశారు. ఆలయ ధర్మకర్తలు దేవేంద్ర నాయుడు, పరందామ గౌడ్, కమిటీ మెంబర్లు రాఘవులు నాయుడు, హేమశేఖర్ నాయుడు, ఓబుల్ రెడ్డి, సుబ్రమణ్యం నాయుడు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ అభివృద్ధే జగనన్న లక్ష్యం: ఎమ్మెల్యే



వికోటలో ఎమ్మెల్యే, జెడ్పి చైర్మన్

ప్రజాశక్తి-వికోట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకు అభివద్ధి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలం తోటకనుమ పంచాయతీ పరిధిలోని రాఘవపల్లి, కస్తూరినగరం, తోటకనుమ గ్రామాల్లో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులతో కలసి పర్యటించారు. ఎమ్మెల్యేకు తోటకనుమ సొంత గ్రామపంచాయతీ కావడంతో ప్రతిగడపకు వెళ్లి రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్న తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. సొంత పంచాయతీలో సమస్యలు లేని గ్రామాలను సష్టించడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీలు తమీం ఖాన్, లక్ష్మణ్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎన్.నాగరాజు, బాల గురునాథ్, హేమంత్ కుమార్ రెడ్డి, కిషోర్ గౌడ్, సర్పంచులు శ్రీనివాసులు, దామోదరం పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే

బంగారుపాళ్యం: స్థానిక సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్.బాబు తెలిపారు. బుధవారం మండలంలోని చిక్కురుపల్లి సచివాలయం గుండ్ల కట్టమంచి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్.బాబు మాట్లాడుతూ అందించే సంక్షేమ ఫలాలు అర్హత గలవారికి అందుతున్నాయా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రాష్ట్ర మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడపగడప కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. వైస్ఎంపీపీ శిరీష్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సోమశేఖర్, జడ్పిటిసి సోమశేఖర్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలేశ్వర, సర్పంచులు శ్రీనివాసులు, బాలాజీ, సుబ్రహ్మణ్యం ధనంజయరావు, తహశీల్దార్ బెన్‌రాజ్, ఎంఈఓ నాగేశ్వరరావు, ఏఈలు గుణశేఖర్ రెడ్డి, కిషోర్ శ్రీధర్, వ్యవసాయ అధికారి పద్మజ పాల్గొన్నారు.

పెద్దపంజాణి: గ్రామీణ ప్రాంత ప్రజల్లో కులమతాలకు అతీతంగా మా నమ్మకం నువ్వే జగనన్న అంటున్నారని వైసిపి జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి సుహెబ్ అన్నారు. బుధవారం ఈ కార్యక్రమం రాయలపేట పంచాయతీ చెన్నారెడ్డిపల్లి గ్రామంలో చిన్న పీర్లమఠం వీధిలో సూహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గహ సారథులు వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. సచివాలయల కన్వీనర్లు హనీఫ్ బాషా, మునిరత్నం, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ అహ్మద్ బాషా, గహసారదులు గంగిరెడ్డి, క్రిష్ణప్ప, నౌషాద్, ముజీబ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



బంగారుపాళ్యంలో...

'విజయం' విద్యార్థులకు సివి రామన్ పురస్కారాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సుచిర్ ఇండియా ఫౌండేషన్- 30వ జిల్లాస్థాయి ఒలింపిడియా పోటీలు సర్ సివి రామన్ యువనైపుణ్య పురస్కారాలు 2023- జిల్లా స్థాయి బహుమతి గ్రహీతలుగా విజయం విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారు. హైదరాబాద్ నగరంలోని రవీంద్ర భారతి వేదికలో 2023వ సంవత్సరం సుచిర్ ఇండియా పౌండేషన్ వారు నెలకొల్పిన సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డును జిల్లాస్థాయిలో విజయం పాఠశాలలో చదువుతున్న 18మంది విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి, విజయం పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజా తేజోమూర్తి విద్యార్థులను అభినందనలు, ఆశీస్సులను తెలియజేశారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని తుంబుకుప్పం ప్రాథమిక వైద్యులు లోహిత్ చంగల్‌రాయులు అన్నారు. బుధవారం మండలంలోని గుండ్లకట్టమంచి బోడబండ్ల గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లోహిత్ చంగల్ రాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాఆరోగ్యం కోసం ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్‌ను నియమించిందని, ప్రతి గ్రామంలోని వైద్యపరీక్షల నిర్వహించి గ్రామీణలకు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఎంపిహెచ్ఓ అను, సూపర్వైజర్ భవద్గీత హరికష్ణ, సెల్వం సుబ్రహ్మణ్యం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ ఫిజిషియన్'ను సద్వినియోగం చేసుకోండి

యాదమరి: ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని మోర్దానిపల్లి గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ 104 వైద్యసేవలు ప్రజలకు అందించారు. ఈసందర్భంగా డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వారి గ్రామంలోనే వైద్యసేవలు అందించాలని సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతినెలా మూడో బుధవారం మోర్దానిపల్లి గ్రామానికి వైద్యబందం వచ్చి ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం కింద వైద్యసేవలు అందించడం జరుగుతుందని అన్నారు. సిహెచ్ఓ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్ బిహెచ్ఓలు ఏఎన్ఎంలు, ఆశా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యంలో..

తల్లిదండ్రుల ఆశయాలు విద్యార్థులు నెరవేర్చాలి

ప్రజాశక్తి- గంగవరం: విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని పొన్నమాకులపల్లి ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయురాలు శశికళ పేర్కొన్నారు. మండలంలోని పొన్నమాకులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా సరస్వతిపూజ, ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. హెచ్ఎం మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ మరలామరలా పొందలేమన్నారు. గురువులు చెప్పే బోధనలు చక్కగా ఆలకించి రానున్న తరగతులలో మంచి మార్కులతో ఉత్తమఫలితాలు పొందాలని ఆశించారు. సహోపాధ్యాయురాలు కాంచన, సిఆర్పీ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు రామమోహన్, హరినాధరెడ్డి, కళావతి, గిరిజ, మునిరాజా, పసల సుబ్రహ్మణ్యం, నరేంద్రబాబు, ప్రియాంక, రాజారెడ్డి పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన మండలంలోని కేజీ సత్రం వద్ద బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం చిత్తూరు గ్రీన్‌పేటకు చెందిన జయకుమార్ ద్విచక్రవాహనం బెంగళూరుకు వెళుతుండగా తవణంపల్లి మండలం టి.పుత్తూరు మొదలపల్లి గ్రామానికి చెందిన రామానాయుడు మనోజు వస్తున్న ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో ముగ్గురికి గాయాలు కాగా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతంరత మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని బైరెడ్డిపల్లి పోలీస్‌స్టేషన్‌లో సంఘ విద్రోహ చర్యలకు పాల్పడని రౌడీషీటర్లకు పిలిపించి వారికి ఎస్సై వెంకట నరసింహులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇకపై ఎలాంటి క్రిమినల్ కేసులూ లేకుండా జాగ్రత్తగా ఉండాలని వార్నింగ్ ఇచ్చారు.

అభివృద్ధిని అడ్డుకోవడం టిడిపి కుట్ర : వైసిపి

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలో వైస్సార్‌సీపీ చేపడుతున్న అభివద్ధిని టిడిపి నేతలు, కార్యకర్తలు చూసి ఓర్వలేక అడ్డుకుంటూ కుట్రపన్ని వైసిపిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ మండల కన్వీనర్ బాబురెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం ఆరోపించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి వైసిపికి చెందిన వారు ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని టిడిపి నాయకులు చెప్పడం పూర్తిగా అవాస్తవమన్నారు. ప్రభుత్వ భవనాలు, కాలనీఇల్లు, రోడ్లు, కాలువలకు ఇసుక తరలించి నిర్మాణాలు చేపడుతుంటే దాన్ని జీర్ణించుకోలేక ఆరోపణలు చేయడం సరికాదన్నారు. జిల్లా ఫారెస్ట్ అధికారికి ఫోటోలు తీసి పంపించడం, వైసిపిపై ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వైసిపిపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితువుపలికారు. సింగసముద్రం సర్పంచ్ చిన్నతాయమ్మ జయప్ప, బల్ల సర్పంచ్ విజయ్, ప్రచారకార్యదర్శి కేశవరెడ్డి, నేతలు మోహన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, చంగారెడ్డి పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి స్వతంత్ర సమర యోధులు సర్దార్ గౌతు లచ్చన్న అని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బుస నాగరాజు గౌడ్ అన్నారు. బుధవారం సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ గీతకార్మికుల ఆరాధ్యదైవం బిసి సంఘ మొదటి స్థాపకులు గీత కార్మికుల కోసం ఎన్నో పథకాలను అమలు చేసిన వ్యక్తిని స్వతంత్ర సమరయోధులు అందుకు కేంద్ర ప్రభుత్వం సర్దార్ గౌతులచ్చన్న బిరుదు ఇచ్చిందని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు బిసి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

గౌతు లచ్చన్నకు నివాళి అర్పిస్తున్న నాయకులు

సంక్షిప్త వార్తలు

దంపతుల దాతృత్వం



ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమలలో వెలసిన స్వయంబీస్వర స్వామి ఆలయానికి అనుబంధంగా నూతనంగా నిర్మించనున్న కళ్యాణ మండపం నిర్మాణం కోసం గ్రామానికి చెందిన చిన్నగంగన్నగారి సిద్ధ మల్లయ్య, పార్వతమ్మ దంపతులు మూడు లక్షల రూపాయల విరాళాన్ని ఆలయ ధర్మకర్తలకు అందజేశారు. ఈసందర్భంగా దంపతులు మాట్లాడుతూ కళ్యాణ మండపానికి తమవంతు సాయంగా మూడు లక్షల రూపాయలు అందజేయడం జరిగిందని, నిరుపేదలు ఆర్థిక స్తోమతలేని వారు కల్యాణాలు జరిపించుకునేందుకు నూతన కళ్యాణమండపం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీసభ్యులు దంపతులను దశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీవీ సోమశేఖర్, డ్రైవర్ శంకర, వన్నూరప్ప గారి రమణ, లింగన్న, చంద్రమౌళి, చిన్నక్క గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ వాలంటీరు పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: మండలంలో ఖాళీలున్న గ్రామవాలంటీరు పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీదేవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో వరత్తూరు, బాలగంగనపల్లె, వింజం, నెల్లేపల్లె, తూగుండ్రం, బంగారెడ్డిపల్లె, నందనూరు, గంగాధరనెల్లూరు, సచివాలయం పరిధిలో ఒక్కొక్క వాలంటరీ పోస్ట్, అదేవిధంగా కలిజవేడు, వేల్కూరు సచివాలయం పరిధిలో రెండేసి వాలంటీర్ పోస్టులకు, వేపంజేరి సచివాలయం పరిధిలో మూడు వాలంటీర్ పోస్టులకు అర్హులైన వారు ఈనెల 23 తేదీలోగా దరఖాస్తులు అందజేయాలని కోరారు. వాలంటీర్ పోస్టులకు సంబంధించి మిగిలిన వివరాలు కోసం ఆయా సచివాలయాల్లో సంప్రదించాలని ఆమె తెలిపారు.

'మిషన్ వాత్సల్య' కు

362 మంది దరఖాస్తులు

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: మిషన్ వాత్సల్యం పథకానికి ప్రాజెక్టు పరిధిలో 362 మంది దరఖాస్తులు చేశారని సిడిపిఓ వినతశ్రీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలో గంగాధర నెల్లూరు మండలానికి సంబంధించి 111 మంది లబ్దిదారులు, పూతలపట్టు మండలానికి సంబంధించి 118 లబ్ధిదారులు, పెనుమూరు మండలానికి సంబంధించి 133 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేశారని ఆమె పేర్కొన్నారు.

'స్వచ్ఛభారత్'లో 'మదర్ థెరిసా' విద్యార్థులు

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని కీలపట్ల పంచాయతీలో బుధవారం మదర్ థెరిసా కళాశాల బీటెక్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహణలో భాగంగా మూడవరోజు పంచాయతీలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టినట్లు అకాడమీ అధికారి రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కోనేటిరాయ స్వామి దేవాలయంలో పిచ్చి మొక్కలు, డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసి గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. కరస్పాండెంట్ రవీంద్రబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఐను సన్మానించిన యుగంధర్ పొన్న

ప్రజాశక్తి- వెదురుకుప్పం: సబ్‌ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.లోకేష్‌ను బుధవారం జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్ పొన్న, నాయకులతో కలిసి ఘనంగా సన్మానిచారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు పురుషోత్తం, ఉపాధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శులు నక్కముని, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

'విలువలతో కూడిన విద్య అవసరం'

ప్రజాశక్తి- గంగవరం: విద్యార్థులకు విలువలతో కూడిన విద్యతో అవసరమని, చదువును మించిన సంపద లేదని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ పత్రిక సంపాదకులు తులసీనారాయణ నాయుడు అన్నారు. బుధవారం కలగటూరు పంచాయతీ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ, సామాజిక సేవా కార్యక్రమాలను పాలుపంచుకోవాలని అప్పుడే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు అగ్నిమాపక కేంద్రం - అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 6వ రోజున పలమనేరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక విన్యాసాలు ప్రదర్శిస్తూ అగ్నిమాపక కరపత్రాలను పంచుతూ అగ్ని ప్రమాదాలు జరిగిన్నప్పుడు ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. అలాగే గ్యాస్ ప్రమాదాలు గురించి ప్రజలకు, ఆసుపత్రి సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి మనోగరన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ హరగోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని మార్చండి..: టిడిపి

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలం పాతపేట పంచాయతీలోని పాతపేట, కుప్పనపల్లి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం బుధవారం టిడిపి మండల అధ్యక్షులు బి.కిషోర్ గౌడ్, సుబ్రహ్మణ్యంశెట్టి ఆధ్వర్యంలో జరిగింది. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికి కరపత్రాలను పంపిణి చేశారు. అనంతరం గ్రామంలోని రచ్చబండ వద్ద బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం అన్ని నిత్యావసర ధరలు పెరిగి సామాన్యులకు గుదిబండగా మారిందని, రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలు నుంచి ఎలాంటి శాశ్వత అభివద్ధి పనులు జరగడం లేదని అన్నారు. నాయకులు శేషు, అమర, శ్రీనివాస్ మూర్తి పాల్గొన్నారు.

IN THE COURT OF THE IX ADDL. DISTRICT JUDGE,CHITTOOR
I.A.No. 23 of 2021
O.S.No. 72 of 2014
Between :
P.Siddaiah ......Petitioner/Plaintiff.
And:
P.Thulasamma and others ...Respondents/ Defendants
NOTICE TO THE RESPONDENT No.17
To
P.LOKESH, S/o Late P.Raghu, Ulavapattedavaripalle Village, Edamavaripalle Post,Chinnagottigallu Mandal,Chittoor District
Please take notice that the above I.A.No. 23 of 2021 in O.S.No.72 of 2014 on the file of the above said court, is filed by petitioner/ plaintiff against you to appoint advocate/ Commissioner to divide the petitioner schedule properties into 8 and allot 2/8th share to you and 15th and 16th defendants as per preliminary decree dt. 24-01-2017. The said petition stands posted to 27-04-2023 for your apperance before the above said Hon'ble court. Please attend before the above said court on 27.04.2023 at 10-30 A.M either in person or through your counsel and to file your objections if any, failing which the amatter will be decided exparte
Sd/- C.SURESH REDDY
Advocate for Petitioner/Plaintiff
Place :Chittoor, Date: 17.04.2023

IN THE COURT OF THE IX ADDL. DISTRICT JUDGE,CHITTOOR
I.A.No. 22 of 2021
O.S.No. 72 of 2014
Between :
P.Siddaiah ......Petitioner/Plaintiff.
And:
P.Thulasamma and others ...Respondents/ Defendants
NOTICE TO THE RESPONDENT No.17
To
P.LOKESH, S/o Late P.Raghu, Ulavapattedavaripalle Village, Edamavaripalle Post,Chinnagottigallu Mandal,Chittoor District
Please take notice that the above I.A.No. 22 of 2021 in O.S.No.72 of 2014 on the file of the above said court, is filed by petitioner/ plaintiff against you to pass final decree in the above suit as per terms of preliminary decree dated 24.01.2017 by appointing advocate/Commissioner for partition of the petition schedule properties. The said petition stands posted to 27.04.2023 for your apperance before the above said Hon'ble court. Please attend before the above said court on 27.04.2023 at 10-30 A.M either in person or through your counsel and to file your objections if any, failing which the amatter will be decided exparte
Sd/- C.SURESH REDDY
Advocate for Petitioner/Plaintiff
Place :Chittoor, Date: 17.04.2023